## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 272 | శనివారం 03-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మే 2:** న్యాయవాదుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. న్యాయవాదుల భద్రత కోసం ఇటీవలే 'ప్రొటెక్షన్ యాక్ట్'ను చట్టం చేశామని.. త్వరలోనే దాన్ని అమల్లోకి తెస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన అడ్వొకేట్స్ సొసైటీ రజతోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదుల సంక్షేమం కోసం మరో రూ.100కోట్లు కేటాయించే విషయమై సీఎంను కోరనున్నట్లు తెలిపారు. అనారోగ్యం పాలైన, చనిపోయిన లాయర్ల కుటుంబాలకు న్యాయవాదుల సొసైటీ అండగా నిలుస్తుండటాన్ని ప్రశంసించారు. తాను కొన్ని అనివార్య పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందని లేకపోతే హైకోర్టులో అడ్వొకేట్‌గా ప్రాక్టీసు చేస్తుండేవాడినన్నారు. ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, జి.మధుసూదన్‌రెడ్డితో కలిసి న్యాయవాదుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. అంతకుముందు ఆయన ఎమ్మెల్యేలతో కలిసి సొసైటీ సిల్వర్ జూబ్లీ సావనీర్‌ను ఆవిష్కరించారు.



# దేశానికే రోల్‌మోడల్‌గా
# నిలిచిన రాష్ట్రం

**- దేశానికే రోల్‌మోడల్ నిలిచిన రాష్ట్రం - తెలంగాణ ప్రతిష్ఠను దేశ స్థాయిలో**

**- చాటిన ప్రతి ఒక్కరికీ అభినందనలు - 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం**

**న్యూఢిల్లీ, మే 2:** దేశవ్యాప్తంగా జరగబోయే ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియకు తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలవడం తనకెంతో గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం ముగిసిన తర్వాత ఆయన 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "జనగణనలో కులగణనకు తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సీడబ్ల్యూసీ కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. నాలుగు గోడల మధ్య, నలుగురి ఆలోచనలతో కాకుండా.. మొత్తం పౌరసమాజం, తెలంగాణ మేధావులు, వివిధ కులసంఘాల నాయకులు, విద్యావేత్తల నుంచి అత్యంత పారదర్శకంగా సలహాలు, సూచనలు స్వీకరించి శాస్త్రీయంగా తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టిన విషయాన్ని సీడబ్ల్యూసీ తన తీర్మానంలో ప్రస్తావించింది. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియ విషయంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవడం నాకెంతో గర్వకారణంగా ఉంది. అత్యద్భుతంగా, అత్యంత పారదర్శకంగా కులగణన నిర్వహించి తెలంగాణ ప్రతిష్ఠను దేశ స్థాయిలో చాటిన ప్రతి ఒక్కరికీ మరోసారి నా అభినందనలు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు సీడబ్ల్యూసీ సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ తాము కేవలం కులాల లెక్కలు మాత్రమే తీయలేదని, వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా పరమైన వెనుకబాటుతనాన్ని కచ్చితంగా నిర్ధారించామని చెప్పారు. ఇంత పకడ్బందీగా కులగణన గతంలో ఎప్పుడూ జరగలేదని తెలిపారు. తాము జరిపిన కులగణన ఆధారంగా అభివృద్ధి ఫలాలను, ఉపాధి కల్పనను అందించే విషయంపై చర్యలు ప్రారంభించామన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లకు నోటీసులు



**న్యూఢిల్లీ, మే 2:** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు శుక్రవారం ఇక్కడి ప్రత్యేక కోర్టు నోటీసులు పంపించింది. నేషనల్ హెరాల్డ్‌కు చెందిన స్థిరాస్తుల బదలాయింపులో మనీలాండరింగ్ జరిగిందని ఆరోపిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వారిపై కేసు నమోదు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ప్రత్యేక జడ్జి విశాల్ గోగ్నే...నిందితులకు వాదన వినిపించే హక్కు ఉందని పేర్కొంటూ నోటీసులు జారీ చేశారు. ఏ దశలోనయినా వినిపించే హక్కు కలిగించడం న్యాయమైన విచారణకు ఊపిరిపోస్తుందని వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను ఈ నెల ఎనిమిదో తేదీకి వాయిదా వేశారు. మూతపడిన నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆస్తుల బదలాయింపులో కాంగ్రెస్ నాయకులు క్రిమినల్ కుట్రకు, ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ బీజేపీ నాయకుడు సుబ్రహ్మణ్యస్వామి 2014లో ప్రయివేటు క్రిమినల్ కంప్లయింట్ దాఖలు చేశారు. 2021 నుంచి ఈడీ దీనిపై దర్యాప్తు చేస్తోంది.

## మూడు సంస్థల ముష్కర దాడే

### ప్రాథమిక దర్యాప్తులో తేల్చిన ఎన్ఐఏ!



న్యూఢిల్లీ, మే 2: పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేపట్టిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ).. లష్కరే తాయిబా ఉగ్రవాద సంస్థతోపాటు పాక్ ఆర్మీ, ఆ దేశ నిఘా సంస్థ ఐఎసఐల హస్తం ఉన్నట్టుగా తేల్చింది. పాక్ ఆర్మీ, ఐఎసఐల ఆదేశాల మేరకే.. లష్కరే తాయిబా సంస్థ ప్రధాన కార్యాలయంలోనే ఈ దాడికి ప్రణాళిక రచించినట్టు అంచనా వేసింది. ఎన్ఐఏ ప్రాథమిక దర్యాప్తు నివేదికలో ఈ వివరాలను పొందుపర్చినట్టు తెలిసింది. రక్షణ శాఖ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ ఆంగ్ల మీడియా సంస్థలు ఈ వివరాలను వెల్లడించాయి. ఈ కేసు దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాదులకు స్థానికంగా సహకారం అందించిన పలువురిని ఎన్ఐఏ అదుపులోకి తీసుకుని ప్రశ్నించింది. ఈ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడిలో కీలకంగా వ్యవహరించిన ఇద్దరు పాకిస్థాన్ ఉగ్రవాదులు హష్మి మూసా (అలియాస్ సులేమాన్), అలీభాయ్ (అలియాస్ తల్హా భాయ్).. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నేతలతో సంప్రదింపులు జరిపినట్టుగా గుర్తించింది.

**ఘటనా స్థలం త్రీడీ మ్యాపింగ్..**

ఉగ్రదాడి జరిగిన బైసరన్ ప్రాంతంలో అత్యాధునిక సాంకేతికత ఆధారంగా ఎన్ఐఏ పరిశీలన జరిపింది. మొత్తంగా 40 తూటా కాట్రిడ్జ్‌లను గుర్తించి, ఫోరెన్సిక్ రసాయన విశ్లేషణకు పంపింది. లైడార్ పరిజ్ఞానం, డ్రోన్ల వీడియోలు, శాటిలైట్ చిత్రాల సాయంతో ఘటనా స్థలం మొత్తాన్ని త్రీడీ మ్యాపింగ్ చేసి.. ఉగ్రవాదులు రాక, దాడి, తిరిగి పారిపోయిన అంశాలపై ఆధారాలను సిద్ధం చేసింది. అదే సమయంలో ఘటనకు ముందు, తర్వాత బైసరన్, పరిసర ప్రాంతాల్లో శాటిలైట్ ఫోన్ల వినియోగం వివరాలను సేకరించింది.

## మళ్లీ సీడబ్ల్యూసీకి 'పాలమూరు' డీపీఆర్

### అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశం



**హైదరాబాద్, మే 2:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ)కు మళ్లీ పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మైనర్ ఇరిగేషన్‌లో మిగిలిన 45 టీఎంసీలు, బచావత్ ట్రైబ్యునల్ వెసులుబాటులో దక్కిన 45 టీఎంసీలు కలిపి 90 టీఎంసీలతో డీపీఆర్‌ను ఈనెల 6 లేదా 7వ తేదీన దాఖలు చేయాలని భావిస్తోంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులపై ఆరా తీశారు. ఇందుకు స్పందించిన అధికారులు మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీలు ఏ విధంగా మిగిలాయనే దానిపై లెక్కలు సక్రమంగా లేవని, పోలవరం ప్రాజెక్టు వల్ల దక్కిన 45 టీఎంసీలపై ఉమ్మడి ఏపీకే అధికారాలు ఉన్నాయని, ట్రైబ్యునల్ తేల్చేదాకా ఈ నీటిపై ఏ రాష్ట్రానికి అధికారాలు రావని సీడబ్ల్యూసీ డీపీఆర్‌ను వెనక్కి పంపిందని తెలిపారు. సీడబ్ల్యూసీ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీల నీటిపొదుపుపై శాస్త్రీయంగా లెక్కలు తీశామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును ఏపీ అవసరాల కోసం కడుతున్నందున.. సాగర్ ఎగువన తెలంగాణ మాత్రమే ఉందని, ఈ లెక్కన 45 టీఎంసీలపై పూర్తి అధికారం తెలంగాణకే ఉందని అధికారులు వెల్లడించారు. దాంతో 90 టీఎంసీలతో డీపీఆర్‌ను దాఖలు చేసి, అనుమతులు సాధించాలని మంత్రి ఆదేశించారు.




## మనం చేయాలి మనమే చేయాలి

### అచ్చ తెలుగులో ప్రధాని 'అండ'

### పలుమార్లు తెలుగులో మాట్లాడిన ప్రధాని

**అమరావతి :** 'అందరికీ నమస్కారాలు' అని తెలుగులో మొదలుపెట్టి... ఆ తర్వాత ప్రసంగాన్ని హిందీలో కొనసాగించడం షరా మామూలే! కానీ... శుక్రవారం ప్రధాని మోదీ ఇందుకు భిన్నంగా వ్యవహరించారు. తెలుగులో మొదలుపెట్టి... మధ్యలోనూ పలుమార్లు తెలుగులో మాట్లాడారు. తెలుగు మాటలతోనే తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్రాభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలుగువారందరికీ అర్థమయ్యేలా... అచ్చ తెలుగులో చెప్పారు. ఇవీ ఆ వివరాలు... "తల్లి దుర్గా భవానీ కొలువైన ఈ పుణ్యభూమిపై మీ అందరినీ కలవడం నాకు ఆనందంగా ఉంది" అంటూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "అమరావతి కేవలం ఒక నగరం కాదు... అమరావతి ఒక శక్తి. ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక ప్రదేశ్‌గా మార్చే శక్తి. ఆంధ్రప్రదేశ్‌ను అధునాత ప్రదేశ్‌గా మార్చే శక్తి"... అని తెలుగులో మరోమారు ఉద్ఘాటించారు. ఆ తర్వాత... నాడు ఎన్టీఆర్ అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ కోసం కలలుకన్నారని తెలిపారు. నేడు ఆంధ్రప్రదేశ్‌ను, అమరావతిని 'వికసిత్ భారత్'కు గ్రోత్ ఇంజిన్‌లా మార్చాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. "చంద్రబాబు గారు, బ్రదర్ పవన్ కల్యాణ్ ఇది మనము చేయాలి. ఇది మనమే చేయాలి"... అని తెలుగులో. నొక్కి వక్కాణించారు. చివర్లో... ధన్యవాదాలు, భారత్ మాతాకీ జై, వందే మాతరం... నినాదాలతో ప్రసంగాన్ని ముగించారు.

## పత్రాలను పరిశీలించాకే నిర్ణయం తీసుకోండి

### పాక్‌లో పుట్టి శ్రీనగర్‌లో స్థిరపడ్డ కుటుంబానికి సుప్రీం ఊరట

**న్యూఢిల్లీ, మే 2:** భారత్‌ను వీడాల్సిన ఓ పాకిస్థానీ కుటుంబానికి సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. బెంగళూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న అహ్మద్ తారిక్ భట్, ఆయన కుటుంబ సభ్యులు ఆరుగురిని దేశం విడిచి వెళ్లాలని అధికారులు ఆదేశించారు. భట్ బెంగళూరులో ఉంటుండగా.. ఆయన కుటుంబం జమ్మూకశ్మీరులోని శ్రీనగర్‌లో ఉంటోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం పాకిస్థానీల వీసాలు రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీంతో శ్రీనగర్‌కు చెందిన భట్ కుటుంబం కూడా పాకిస్థాన్ వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో భట్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్‌కే సింగ్ ధర్మాసనం శుక్రవారం వాదనలు విన్నది. తమవద్ద భారత ప్రభుత్వం ఇచ్చిన ఆధార్, పాన్, ఓటర్ ఐడీతో పాటు పాస్‌పోర్టు ఉన్నాయని భట్ సుప్రీంకోర్టుకు తెలిపారు. స్పందించిన ధర్మాసనం.. "ఈ కుటుంబాన్ని పాక్ పంపించే అంశంలో అధికారులు నిర్ణయం తీసుకునే ముందు వారు చూపుతున్న పత్రాలను తనిఖీ చేయాలి" అని ఆదేశించింది. అధికారుల నిర్ణయంతో సంతృప్తి చెందకపోతే పిటిషనర్లు జమ్మూకశ్మీర్ హైకోర్టును ఆశ్రయించవచ్చని సూచించింది.



# రాజ్యాంగ ఫలాలు పేద ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి.**

**మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జామ తండా, రత్తి రామ్ తండా, నల్లగుట్ట తండాల్లో జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమం.**



**తొవ్వ, నెల్లికుదురు, మే 02**

భారత రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ సమానత్వం, తోపాటు ప్రాథమిక హక్కులను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జామ తండా, రత్తి రామ్ తండా, నల్లగుట్ట తండాలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఏఐసీసీ పిలుపులో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేల ఆదేశానుసారం మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, యువజన నేత ఆకుతోట సతీష్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న మనువాదులను అడ్డుకునే ప్రయత్నంలోనే ఈ యాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, కలలు గన్న పేదల రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. నాడు ఇందిరా గాంధీ ప్రధానిగా దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఆ క్రమంలోనే పేదలకు ఇండ్లు, నివాస స్థలాలు, సాగు భూమి, జీవనధార బావులు లాంటి అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం మతోన్మాద శక్తులను ఉసిగొలుపుతూ రాజ్యాంగానికి రక్షణ లేకుండా చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో అందరూ పాల్గొని కాంగ్రెస్ కు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు భాస్కర్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు దేవేందర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపల్లి వెంకటేష్, సురేష్ నాయక్, యాకూబ్ నాయక్, గుగులోతు రాజు నాయక్, రమేష్ నాయక్, వీరన్న నాయక్, రవి నాయక్ తదితరులున్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**తొవ్వ,నెల్లికుదురు మే02**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ఆలేరు పాఠశాల టాపర్లు గా నిలిచిన విద్యార్థులను సన్మానించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ తెలిపారు. మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థి జీ.విజయ్ కుమార్ తో పాటు మిగతా విద్యార్థులందరికి పూల బొకేలు అందించి శాలువాతో శుక్రవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుముందు ఇదే తరహాలో మంచి ప్రతిభను కనబరిచి పై చదువుల్లో కూడా ప్రథమ స్థానంలో నిలవాలని తద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు నేటి సమాజంలో చదువును మించిన ఆస్తిపాస్తులు లేవని అన్నారు చదివే మనిషికి మంచి గౌరవాన్ని తెచ్చిపెడుతుందని తెలిపారు 10 ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత సౌకర్యాలు

**ఏకరూప దుస్తుల క్లాత్ లు పంపిణీ - మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్**




**తొవ్వ, నెల్లికుదురు, మే02**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, ఉచిత సౌకర్యాలు ఉంటాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఏ రామ్ దాసు అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం పాఠశా లకు ఏకరూప దుస్తుల క్లాత్ ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్ మధ్యాహ్నం భోజనం పాఠ్యపుస్తకాలు తదితర ఉచిత సౌకర్యాలను అందుబాటులో ఉంటాయని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ బడులకి పంపించాలని ప్రైవేటు బడులు వద్దు ప్రభుత్వ బడులు ముద్దు అని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ మస్కాపురి.సుధాకర్ కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్ సిఆర్పిలు బైరు కవిత, జంపాల కవిత, బొడ్డు వీరస్వామి, అసోద భాస్కరరావు, ఐఆర్పి యాకయ్య మెసెంజర్ రత్నపురం.యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## గాలి వాన బీభత్సానికి బయ్యారం అతలాకుతలం

**136 ఏండ్ల నాటి చరిత్ర కలిగిన ముత్యాలమ్మ తల్లి మర్రి చెట్టు నేలకొరిగింది**

**ఐకెపి కేంద్రాల వద్ద ధాన్యం నీటి పాలు**



**తోవ్వ, బయ్యారం మే 2.**

బయ్యారం మండల కేంద్రంలో అర్ధ రాత్రి గాలి, వాన బీభత్సానికి ముత్యాలమ్మ ఆలయం వద్ద 136 సంవత్సరాలుగా వున్న మర్రి చెట్టు వెర్ల తో సహా నేల మట్టమయ్యింది..ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారిపై బారి వృక్షాలు నెలకొరగటం తో గంటల తరబడి వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. ఇది ఇలా వుండగా 150 నుండి 300 వేగం తో వచ్చిన గాలి, వాన బీభత్సానికి మామిడి, వరి, మొక్కజొన్న రైతులకు అపార నష్టం కలిగింది,జగ్గుతాండ గ్రామ పంచాయతీ పరిధిలో గుర్రం రమేష్,భూక్యా అమ్మి గృహాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి.కరెంటు పోల్ లు విరిగి విద్యుత్ స్తంభించింది.ఉరుములు మెరుపులతో, పిడుగులతో భూమి దద్దరిల్లింది.మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలపై, వైర్ల చెట్ల పై పడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది.దీనితో రైతులు కల్లాలు ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది.రైతులకు సామాన్య జనం గాలివాన బీభత్సానికి అతలాకుతలం అయ్యారు. మండలంలో రేకుల ఇండ్లు, గుడిసెలు గాలి దుమారానికి నేల వాలినట్లు సమాచారం.ఇల్లందు,మహబూబాబాద్ ప్రధాన రహదారి పై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.,మండలంలో ప్రాణ,ఆస్తినష్టం పూర్తి సమాచారం


రాజ్యాంగ ఫలాలు పేద ప్రజలకు

అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి.

మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జామ తండా, రత్తి రామ్ తండా, నల్లగుట్ట తండాల్లో జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమం.

తొవ్వ, నెల్లికుదురు, మే 02

భారత రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ సమానత్వం, తోపాటు ప్రాథమిక హక్కులను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జామ తండా, రత్తి రామ్ తండా, నల్లగుట్ట తండాలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఏఐసీసీ పిలుపులో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేల ఆదేశానుసారం మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, యువజన నేత ఆకుతోట సతీష్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న మనువాదులను అడ్డుకునే ప్రయత్నంలోనే ఈ యాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, కలలు గన్న పేదల రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. నాడు ఇందిరా గాంధీ ప్రధానిగా దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఆ క్రమంలోనే పేదలకు ఇండ్లు, నివాస స్థలాలు, సాగు భూమి, జీవనధార బావులు లాంటి అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం మతోన్మాద శక్తులను ఉసిగొలుపుతూ రాజ్యాంగానికి రక్షణ లేకుండా చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో అందరూ పాల్గొని కాంగ్రెస్ కు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు భాస్కర్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు దేవేందర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపల్లి వెంకటేష్, సురేష్ నాయక్, యాకూబ్ నాయక్, గుగులోతు రాజు నాయక్, రమేష్ నాయక్, వీరన్న నాయక్, రవి నాయక్ తదితరులున్నారు.




## కుల గణనతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం

**-మండల కేంద్రంలో మోడీకి పాలాభిషేకం**

**-మండల బిజెపి అధ్యక్షుడు నాయం శ్రీనివాస్**

**బయ్యారం,తోవ్వ,మే 2.**



స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 1956 లో కుల గణన చేసి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలో లేకపోయేసరికి కులగణన గుర్తుకొచ్చిందని బయ్యారం మండల బిజెపి అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో మోడీ ప్రభుత్వం బీసీల పక్షాన ఉన్నదని, ప్రజల పక్షాన ఉండేందుకు కుల గణన సహాయ పడుతుందని,ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని కొనియాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన అంటూ స్పష్టమైన కులగణనను చేయలేదని కొన్ని కులాలను బీసీలను కలిపి బీసీలు గా అభివర్ణించారని దుయ్యబట్టారు.ఈ సందర్భంగా మోడీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించి కులగణన పారదర్శకతతో చేసి పరిపాలన అందరికీ అందే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్,నరేష్, మల్లేష్, ఉపేంద్ర,దాసరి క్రాంతి ,కృష్ణ,కొరియాల చంద్రయ్య,ఈసం రామ్మూర్తి,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూమిలో మట్టి తోలుకోవాలన్నా అనుమతులు తప్పని సరి

**-అక్రమంగా మట్టి తరలించిన వారిపై చర్యలు తప్పక తీసుకుంటాం..**

**-బయ్యారం తహశీల్దార్ బి.విజయ..**

**బయ్యారం,తోవ్వ,మే 2.**



మండలంలో అక్రమ మట్టి తోలకాలపై మట్టి దొంగలపై పలు దినపత్రికలలో ఏప్రిల్ నెల 24 నుండి 29 వరకు వరుస కథనాలను అందిస్తున్న విలేకరులతో బయ్యారం తాహశీల్దార్ బి.విజయ శుక్రవారం మాట్లాడుతూ సోలం వారి కుంటలో,మండలంలో ఏ ఇతర కుంటలలో,చెరువులలో రెవిన్యూ భూములలో,రైతు పట్టా భూములకు సంబంధిత శాఖల,అధికారుల అనుమతి లేకుండా మట్టి తరలించడం నేరమని,సోలేం వారి కుంటలో మట్టి తవ్వాకాలు జరిపిన వారికీ ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు.సోలెం వారి కుంట రెవెన్యూ పరిధిలోని 204 సర్వే నెంబర్ లో కలిగి ఉన్నట్లు సర్వేయర్ తో సర్వే చేసినట్లు తెలిపారు.ఆ సర్వే నెంబర్లో చిన్నపాటి కుంట ఉండటంతో దానిని గుర్తించి మండల ఇరిగేషన్ అధికారులకు, మైనింగ్ అధికారులకు పత్రిక కథనాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించామని తెలిపారు.వారిచ్చే సమాచారాన్ని బట్టి సోలెంవారికుంటలో మట్టి తవ్వాకాల జరిపిన వారు ఆ మట్టి ఎక్కడికి తరలించారు.కుంటలో ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగింది,అనే దానిని సర్వే చేపట్టి,పరిశీలించి దర్యాప్తు చేపట్టి చట్టపరంగా అక్రమ మట్టి తవ్వకం దారులపై చర్యలు తీసుకొని తగు నివేదికను జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు.దీనిపై ఇరిగేషన్ సబ్ డివిజనల్ అధికారి కృష్ణ ను వివరణ కోరగా సోలెం వారి కుంట మా పరిదిలో లేదు.చిన్న కుంట జాతీయ ఉపాధి హామీలో నిర్మాణం జరిగింది.ఈ ప్రాంతం బయ్యారం రెవిన్యూ పరిధిలోనే ఉన్నట్లు సమాచారం.మా పరిదిలో ఉంటే ఎప్పుడో తగు చర్యలు తీసుకునే వాళ్ళం అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కృషితోనే కులగణన పార్లమెంట్లో ఆమోదం

**రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**మహబూబాబాద్ పట్టణ అర్బన్ అధ్యక్షులు "ఘణపురం అంజయ్య "**



**తొవ్వ,మహబూబాబాద్, మే 02:**

కాంగ్రెస్ పార్టీ కృషితోనే కులగణన పార్లమెంట్లో ఆమోదం లభించిందని కుల గణన తో అణగారిన బిసి వర్గాలకు న్యాయం జరుగుతుందని మహబూబాబాద్ పట్టణ కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘణపురం అంజయ్య అన్నారు శుక్రవారం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ సభలో ఏఐసిసి అగ్ర నాయకులు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీసీ కులగణన చేయాలని చెప్పిన సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి బీసీ కులగణన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . గత 11 ఏండ్ల లుగా బీసీ కుల గణన చేయకుండా కాలాపన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం,పై పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగానే తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం, కుల గణన ఆమోదించిందన్నారు కాకుండా రాహుల్ గాంధీ గాపోరాట ఫలితంగా బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేయాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు రాష్టంలో బీసీ ప్రజలు సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, స్థానిక సంస్థలు రిజర్వేషన్ పెంచి విధంగా 42% స్థానిక సంస్థల విద్య ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కులగణన సాధ్యమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింగ్రాల రామదాసు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు యాకుబ్,ఐ ఎన్ టి యు సి టౌన్ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ టౌను ప్రధాన కార్యదర్శి బండారు చిరంజీవి టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ్ సింగ్, మహిళా వింగ్ పట్టణ అధ్యక్షులు అనంతుల రాజమ్మ మహిళా కార్యదర్శి సరస్వతి, నాయకులు సప్పిడి రంజిత్, వంకుడోత్ రాంజీ, బండి శ్రీహరి, 26 వార్డు ఎస్సీ సెల్ ఇరుగు వీరన్న,అధ్యక్షులు వంగూరు పరుశురాం, శివ శంకర్, కోళ్ల సత్యనారాయణ, సూరినేని కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ పిల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ ,రపాక పద్మ 26వ వార్డు అధ్యక్షురాలు, 17వ వార్డు గండమల రాణి,ఎల్కా సుజాత, చంద్రపెల్లిరమ్య , నాగమణి, తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి:మే 02**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామానికి చెందిన కూనూరు కలమ్మ భర్త అంజయ్య నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఇరువురు దివ్యాంగులు . వీరికి ఇద్దరు ఆడపిల్లలు. సొంత ఇల్లు లేక రోడ్డు మీద రేకుల షెడ్డు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఇల్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ - మనందరి బాధ్యత

**దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలి.**

**రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది..**

**శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి,**



**తొవ్వ,తోఉరు,మే 02:**

భారత రాజ్యాంగ పరిరక్షణ – మనందరి బాధ్యత..అని దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి, అన్నారుశుక్రవారం ఏఐసీసీ , పీసీసీ ఆదేశాల మేరకు పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు గా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ..తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారతరాజ్యాంగం తోనే దేశ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, యూత్ అధ్యక్షులు హరీష్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పార్టీ నాయకుల కుటుంబాలకు అండగా వుంటా

**పలు కుటుంబాలను మాజీ మంత్రి "ఎర్రబెల్లి " పరామర్శ**



**తొవ్వ ,పాలకుర్తి , మే 02:**

పార్టీ కోసం పనిచేసిన నాయకుల కుటుంబలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు . శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ గాటబత్తిని రమేష్ అత్తమ్మ (కామవరపుఉపేంద్ర ) మరణించగా ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . అనంతరం కొడకండ్ల మండలం లక్ష్మక్కపెల్లి బి ఆర్ ఎస్ గ్రామా పార్టీ అధ్యక్షులు కాటూరి కృష్ణమూర్తి తండ్రి కాటూరి యాదగిరి స్వామిఆనారోగ్యంతో మృతి చెందగా మృత దేహానికి పులా మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు . అనంతరం రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోలి సంపత్ రెడ్డి, జక్కుల అనిల్, కొమ్ము మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు . దేవరుప్పుల మండల కోలుకొండ గ్రామానికి చెందిన కార్యకర్తలు జడల బిక్షపతి, మాచర్ల ప్రవీణ్, కుటుంబాలను పరామర్శించారు. తొర్రురు మండలం గుర్తూరు గ్రామ బి ఆర్ ఎస్ సీనియర్ కార్యకర్త పెంట కొమురయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమాలో ఆయా మండల పార్టీ అధ్యక్షులు గ్రామా పార్టీ నాయకులు ముఖ్య కార్యాకర్తలు పాల్గొన్నారు

## అరూరులో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం




**యాదాద్రి జిల్లా:వలిగొండ: తోవ్వ ప్రతినిధి :మే 02**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో శుక్రవారం ,ఆల్ ఇండియా పిలుపుమేరకు కాంగ్రెస్ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .మాత్మ గాంధీ కి,అంబేద్కర్ కు,పూలమాలవేసి అరూరు గ్రామంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,మార్కెట్ చైర్మన్ భీమ్ నాయక్ , మాజీ వలిగొండ ఎంపీపీ చిట్టిడి జనార్దన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాసు, వలిగొండ మండలఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకా చారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త లు, రవి కుమార్,మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, మాజీ సర్పంచ్ చెమ్మయ్య, ఆరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాలశంకర్, మరియు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్, పిట్టల సుధాకర్,, రేఖ మచ్చ గిరి, ఎర్ర సాయి గౌడ్, ఆవుల అంజయ్య,ఆవుల సత్యనారాయణ, పోలేపాక రమేష్, మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి : తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఓ వైపు సినిమాలు ,ఆరో వైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగులో ఓదెల అనే సినిమా చేస్తుంది. తాజాగా తమన్నా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది.



# ప్రశాంత్‌నీల్ డైరెక్షన్‌లో ఊర్వశీ రౌతేలా ప్రత్యేక పాత్ర

## మొన్న బాబాయ్.. నేడు అబ్బాయ్‌తో నటన

గత కొద్ది రోజులుగా బాలీవుడ్ భామ ఊర్వశీ రౌతేలా పేరు మీడియాలో మారు మ్రోగిపోతోంది. నిజానికి ఊర్వశీ రౌతేలా టాలీవుడ్ లోకి 2023లో అడుగు పెట్టిన ఏడాదే 'వాల్తేర్ వీరయ్య'తో పాటు 'ఏజెంట్', 'బ్రో' , 'స్కంద' మూవీస్ లో స్పెషల్ సాంగ్ లో నర్తించి భారీ ఎత్తున సందడి చేసేసింది. అయితే అప్పటికే ఆమె 'బ్లాక్ రోజ్' అనే ద్విభాషా చిత్రం (తెలుగు, హిందీ)లో హీరోయిన్ గా నటించింది కానీ అదింకా విడుదలకు నోచుకోలేదు. ఇక బాలకృష్ణ సరసన ఏ ముహూర్తాన ఊర్వశీ రౌతేలా 'డాకు మహరాజ్'లో నటించిందో కానీ ఆమె ప్రతి కదలిక అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. ఆమెతో కలిసి బాలకృష్ణ వేసి స్టెప్పులు సోషల్ మీడియాలో పాజిటివ్ గానూ నెగెటివ్ గానూ కూడా వైరల్ అయ్యాయి. దానికి తోడు ఇటీవల ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాగానే... ఆమె సన్నివేశాలను, పాటను తొలగించారనే ప్రచారం జరిగిపోయింది. కానీ అందులో నిజం లేదని తెలిసింది. అయితే... ఓటీటీలో వివిధ భాషల్లో స్ట్రీమింగ్ కాగానే ప్రేక్షకులు బ్రహ్మ రథం పట్టేస్తున్నారు. ఇది చాలదన్నట్టుగా ఇప్పుడు ఈ అందాల ముద్దుగుమ్మ జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ మూవీలోనూ ఓ కీలక పాత్ర పోషించబోతోందనే వార్త ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ను దర్శకుడు ప్రశాంత్ నీల్ మొదలెట్టాడు. అందులో ఊర్వశీ నటిస్తోందని, వచ్చే షెడ్యూల్ లో ఆమె జాయిన్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్ట్ కోల్ కతా బ్యాక్ డ్రాప్ లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ మాస్ మూవీలో ఎన్టీయార్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తోంది. అలానే మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. వచ్చే యేడాది జనవరి 9న రాబోతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. విశేషం ఏమంటే... 'వాల్తేర్ వీరయ్య, డాకు మహారాజ్' తర్వాత ఊర్వశీ రౌతేలాకు ఇది మూడో సంక్రాంతి మూవీ అవుతుంది.



# బాలీవుడ్‌లో స్త్రీ పాత్రలకు తక్కువ ప్రాధాన్యత : కంగనా


డైరెక్టర్ అనురాజ్ బసు దర్శకత్వం వహించిన గ్యాంగ్ స్టర్ చిత్రంతో కంగనా బాలీవుడ్ తెరంగేట్రం చేసింది. ఇందులో ఆమె నటనకు ప్రసంసలు అందుకుంది. ఆ తర్వాత ఫ్యాషన్ సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. హిందీలో క్వీన్, మణికర్ణక, తను వెడ్స్ మను వంటి చిత్రాలతో స్టార్ డమ్ అందుకుంది. తెలుగులో ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ చిత్రంలో నటించింది కంగనా. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆమె నటించిన తను వెడ్స్ మను సినిమా రూ.100 కోట్లు దాటిన తొలి హీరోయిన్ సెంట్రిక్ సినిమాగా నిలిచింది. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టింది. ముక్కుసూటిగా మాట్లాడడంతో బాలీవుడ్ పెద్దలు ఆమెను దూరం పెట్టారు. ఆమెకు అవకాశాలు రాకుండా అడ్డుకున్నారు. దీంతో తనే నిర్మాతగా మారి సినిమాలను నిర్మిస్తుంది. ఇప్పుడు బీజీపీ పార్టీలో చేరింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్ లోని మండి నుంచి ఆమె ఎంపిగా పోటీ చేసి ఘన విజయం సాధించింది. తాజాగా బాలీవుడ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది కంగనా. బాలీవుడ్ సినిమాల్లో వివాహబంధాన్ని తప్పుగా చూపిస్తున్నారని ఆమె అన్నారు. అంతే కాదు బాలీవుడ్ సినిమాల్లో స్త్రీల విలువను తగ్గించే సందర్భాలెన్నో చూశాను అని కంగనా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

# రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్

### ప్రభాష్‌కు నేను పెద్ద ఫ్యాన్

**మాళవిక మోహనన్**

కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్ధం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు..



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ

శనివారం

జనరల్ న్యూస్

# పాక్ ఐఎస్ఐ పనే పెహల్గామ్ ఉగ్రదాడి...!

## ఆ సంస్థ మార్గనిర్దేశంలోనే లష్కరే అటాక్ ఎన్ఎస్ఐఏ విచారణలో కీలక విషయాలు వెల్లడి

తొవ్వ డెస్క్ .మే 01:

పెహల్గామ్ ఉగ్రదాడి విచారణ ఎన్ఐఏ అధికా రులు వేగవంతం చేశారు. కాల్పులు జరిగిన సమయంలో ఉగ్రవాదులను చూసిన పర్యాటకులను స్థానిక పోలీసు ఉన్న తాధికారుల పర్యవేక్షణలో ఎన్ఐఏ అధికారులు ఒక్కొక్కరిగావిచారిస్తూ ముందుకు వెళ్తున్నారు. కాల్పులు జరిగిన స్పాట్లో అక్క డున్న వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.ఫోరెన్సిక్ బృందం విడతలవారీగా పర్యాటక గైడ్ లను పర్యాటకులను విచారిస్తున్నారు ముమ్మరం చేస్తున్నారు.లష్కరే హెడ్ క్వార్టర్స్ లో రూట్ మ్యాప్..ప్రాథమిక దర్యాప్తులో భాగంగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పహెల్గాం టెర్రర్ అటాక్ కుట్ర వెనుక లష్కరే- పాకిస్తాన్ ఐఎస్ఐ కలిసి పని చేసినట్లుగా అధికారులు గుర్తించినట్లుగా తెలుస్తోంది. పాకిస్తాన్కు చెందిన ఓ సీనియర్ ఐఎస్ఐ అధికారి మార్గనిర్దేశంలోనే లష్కరే ఉగ్ర మూకలు అమాయక టూరిస్టులపై దాడికి పాల్పడి నట్లుగా సమాచారం. లష్కరే హెడా క్వార్టర్లోనే ఉగ్ర దాడికి సంబంధించి రూట్ మ్యాప్ రూపొందించా రని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

# ఆదివాసీల ను హననం చేసే ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి

# కేంద్రం వేంటనే మావోయిస్టులతో చర్చలు జరపండి ...

## వామపక్షాల డిమాండ్

తొవ్వడెస్క్ ,మే 02:

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా శాంతిచర్చలు జరపాలని , ఆదివాసీలను హననం



చేసే ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి అని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్లో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో కేంద్రాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమాన్నికి . సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరుగగా ఎంఎల్ సి నెల్లికంటి సత్యం, జస్టిస్ బి.చంద్ర కుమార్, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ ఎం ఏల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.జి.రాంచందర్, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఆర్ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి ఎ.జానకిరాములు, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజా రమేష్ , ఎస్ (కమ్యూనిస్టు) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మురహరి, పార్వర్డ్ బ్లాక్ నాయకులు ప్రసాద్, సిపిఐ న్యూడెమోక్రసీ నాయకులు విశ్వనాధ్, అరుణోదయ నాయకురాలు విమలక్క ప్రసంగించారు. కగార్ ఆపరేషన్ పేరుతో రాజ్యాంగానికి




విరుద్దంగా కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మానవ సంహారాన్ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో బేషరత్ చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. మావోయిస్టులు శాంతి చర్చలు ప్రతిపాదించడం, ఆ తర్వాత వారు ఒక్క దాడికి పాల్పడిన ఘటన కూడా లేదన్నారు. రాజ్యాంగబద్దంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం తక్షణమే వారిని శాంతి చర్చలకు పిలవాల్సిందిపోయి అందుకు పూర్తి విరుద్దంగా 25 వేల మంది కేంద్ర సాయుధ బలగాలతో కర్రెగుట్టలను అష్ట దిగ్బంధనం చేసి ఆదివాసీల హననానికి వ్యూహ రచనలు చేయడం దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అకాలవర్షం రైతన్నకు అపార నష్టం

## గాలి వానకు నష్టపోయిన పంటలు

తొవ్వ డెస్క్ , మే 02:



రాష్ట్రవ్యాప్తంగా గురువారం రాత్రి కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టం మిగిల్చింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిముద్దయ్యింది. గాలివాన బీభత్సానికి వరి పైరు నేలకొరిగింది. మామిడి కాయలు పెద్ద సంఖ్యలో నేలరాలాయి. పలు చోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చేతికందొచ్చిన పంట నీటిపాలు కావడంతో కర్షకులు ఆవేదన చెందుతున్నారు.ఉరుములు, మెరుపులు : ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయ్యింది. గాలివాన బీభత్సానికి కాటారం – మేడారం రహదారిపై చెట్లు విరిగిపడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మహబూబాబాద్, గూడూరు, బయ్యారం, కురవి, మండలాల్లో పలు చోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరగా మామిడి కాయలు నేల రాలాయి









తొవ్వ

శనివారం

జనరల్ న్యూస్


## శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఘనంగా తిరునక్షత్రం



తొవ్వ,మహబూబాబాద్,మే 02:

శ్రీ త్రిదండి రామానుజాచార్యుల తిరునక్షత్రం కార్యక్రమాన్ని మానుకోట లోని శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో శుక్రవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి విగ్రహానికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు విసనకర్రలు, పూలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమణయ్య, చాపల ఉషాబాపురెడ్డి, పులి యాదమ్మ, పరకాల పద్మ, మల్లం సువర్ణ, సింగం చంద్రకళ, కైరంకొండ లలిత, మొగిలి ప్రసాద్ రెడ్డి, కొల్లూరు రవికుమార్, సింగం మనోహర్, పరకాల ఉపేందర్ రెడ్డి, బవిరిశెట్టి శ్రీనివాస్, మేక ప్రవీణ్ రెడ్డి, జూలకంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ను ప్రోత్సహించాలి.

### జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న



తొవ్వ మహబూబాబాద్, మే. 2

మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ను ప్రోత్సహించాలి.జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు . శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి కార్యాలయం లో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న క్షేత్రస్థాయి అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా లో ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. రైతుల ను ఆయిల్ పామ్ , పండ్ల తోటలు, కూరగాయలు, మల్బరీ తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు కు సమాయత్తం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ఆయిల్ పామ్,మిరప, పండ్లు, కూరగాయలు తదితర కరపత్రాలను క్షేత్రస్థాయి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, ఆయిల్ ఫెడ్ , బిందు సేద్య అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతోబాధపడుతున్నకుటుంబాలను అండగా

### యూత్ కాంగ్రెస్ రాష్ట నాయకుడు పోరిక సాయి శంకర్ పరామర్శ



తొవ్వ,ప్రతినిధి మే 02:

మహబూబాబాద్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ కుటుంభలను శుక్రవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పోరిక సాయి శంకర్ పరామర్శించారు ఈ సందర్భంగా వావిలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ సుందర్ కుటుంబాన్ని కంబాలపల్లి గ్రామానికి చెందిన మహబూబాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు జామండ్లపల్లి గ్రామానికి చెందిన పిట్టల నవీన్ వారి కుటుంబాలని పరామర్శించారు అంతకు ముందు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్సారిఇంట్లో తేనేటి విందుకు హాజరయ్యారు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గుగూలోత్ వంశీ నాయక్,బయ్యారం పిఎసిఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,మాలోత్ అరుణ్ , విక్రమ్,హస్సేన్,ఫరూక్,ఇంతియాజ్,ఫహద్,బాబీ తదితరులు పాల్గొన్నారు

## సికిల్ సెల్ ఎనీమియాను అరికట్టాలి

### వ్యాధిగ్రస్తులకు మందులను పంపిణీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



తొవ్వ , మహబూబాబాద్, మే. 2

జాతీయ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ భాగంగా శుక్రవారం మహబూబాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్, సికిల్ సెల్ అనీమియా వ్యాధిగ్రస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, సికిల్ సెల్ అనీమియా అనేక వంశాను గత రక్త రుగ్మత, సాధారణ మనిషి రక్తంలోని, ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్త నాళాల ద్వారా, శరీరమంతా ప్రయాణిస్తూ, వివిధ అవయవాలకు, ప్రాణవాయువును సరఫరా చేస్తుంటాయన్నారు. కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల, ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలో, మార్పు చెందుతాయని, ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్త కణంలోని, ఒక జన్యు సికిల్ సెల్ గాను, ఒకటి మామూలుగాను, ఉన్నట్లయితే అటువంటివారిని, సికిల్ సెల్ క్యారియర్లు వీళ్ళకి, ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అయితే వివాహం చేసుకున్న దంపతులు ఇద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వీరికి పుట్టే పిల్లలు రక్త కణంలోని రెండు జన్యులు వంపు తిరిగి ఉంటాయన్నారు. ఈ వ్యాధి ఉన్నవారు రక్తహీనతకు గురవుతున్నారని, తగిన చికిత్స తీసుకోకపోతే, తీవ్రమైన సమస్యలతో బాధపడు తారు అన్నారు, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు సాధారణంగా, ఆరు నెలల వయసులో ప్రారంభమవుతాయని, అది ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి, భిన్నంగా ఉంటాయని కాలక్రమేన మారవచ్చుని పేర్కొన్నారు.

## వేసవిలోప్రజలుఅప్రమత్తంగా ఉండాలి




తొవ్వ ,మంచాల,మే 02

వేసవి కాలంలో ఎండా తీవ్రత ప్రభావం వాళ్ళ జరిగే అనర్థాలను తెలుసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ముఖ్య ఉద్దేశంతో శుక్రవారం

మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో లో ప్రజలకు ఆవగాహన సదస్సు చేపట్టారు . ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారిని డాక్టర్ దీప్తి ప్రియాంక అవగాహన లో మాట్లాడుతూ మే నెలలో ప్రజలందరు ఎవరు వడదెబ్బ బారిన పడకుండా పరిపూర్ణమైన ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలని . ఒంటికి వదులుగా ఉండే దుస్తులు ధరించాలని . ఎండలో ప్రయాణించే వారు గొడుగు, హెల్మెట్, గ్లౌజ్‌లు వాడాలని . తీసుకునే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండేవిధంగా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాదిగ జేఏసీ చైర్మన్ కంబాలపల్లి భాస్కర్ గ్రామ సెకరిటరీ వెంకటేశం గ్రామనాయకులు మాజీ ఎంపీపీ మంకు ఇందిరా మాజీ సర్పంచ్ పండాల జంగయ్య గౌడ్, మంచాల మండలం బిజెపి అధ్యక్షులు నూకం రాజు , లాలగారి జంగయ్య,బడ్డ విజయ్, కొండిగారి శ్రవణ్, ప్రజా గళం భూపాల్ గారు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశవర్కర్స్ తదితరులు పాల్గొన్నారు .

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

శనివారం 3 మే 2025 పేజీలు 2


## నేతన్నలకూ రుణమాఫీ: తుమ్మల

**యాదాద్రి/ఖమ్మం, మే 2:** రైతులకు రుణమాఫీ చేసినట్లుగానే, నేతన్నలకు కూడా రుణమాఫీ చేస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. చేనేత వర్గాల సమస్యలపై క్యాబినెట్‌లో చర్చించి, త్వరలోనే విధివిధానాలు ఖరారు చేయనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిలో చేనేత సదస్సులో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ. 8.50 కోట్లతో నిర్మించనున్న అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులకు, రూ. 50లక్షలతో నిర్మిస్తున్న టేబుల్ టెన్నిస్ ఇండోర్ హాల్ భవన పనులకు శంకుస్థాపన చేశారు.



## మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో

# రెవెన్యూ సదస్సులు

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు
- అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 2:

భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,మే 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు.

# రేషన్ కార్డులు వచ్చేశాయి..




- మీ సేవ కేంద్రాల చుట్టూ దరఖాస్తుదారుల ప్రదక్షిణలు
- 9,731 కుటుంబాలు మాత్రమే గుర్తింపు
- పదేళ్లుగా రేషన్ కార్డులకు ఎదురుచూపులు
- జిల్లాలో 1,73,578 రేషన్ కార్డులు

సిరిసిల్ల :

ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హుల నిరీక్షణకు తెరపడింది. పేదలకు రేషన్ కార్డులను జారీ చేసింది. ఇటీవల కుల గణన ద్వారా చేపట్టిన సర్వే అధారంగా గుర్తించిన వారికి, అలాగే మీ సేవలో దరఖాస్తులు చేసుకున్న వారి అర్హతలపై కుటుంబాలను గుర్తించి జనవరి మాసంలో సర్వేలు చేశారు. దానికి అనుగుణంగా రేషన్ కార్డులు జారీ కావడంతో మీ సేవ కేంద్రాలకు వెళ్లి దరఖాస్తుదారులు మంజూరీని చూసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించడమే కాకుండా నిరంతర ప్రక్రియగా ఉంటుందని చెప్పారు. క్షేత్రస్థాయిలో సర్వేలు చేసి ఆన్‌లైన్ ద్వారా మంజూరీ ఇచ్చారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులతో పాటు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2023 డిసెంబరు 26 నుంచి 2024 జనవరి 8 వరకు ఆరు గ్యారంటీల ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. ఆరు గ్యారంటీల్లో రేషన్ కార్డు ఆప్షన్ లేకపోయినా అదనంగా దరఖాస్తులను స్వీకరించారు.

ఆరు గ్యారంటీల్లో 1.91 లక్షల దరఖాస్తులు రాగా, 40 వేల మంది రేషన్ కార్డులు, మార్పులు, చేర్పులకు దరఖాస్తులు చేసుకున్నారు. అందరికి కార్డులు వస్తాయని ఎదురుచూసిన క్రమంలో ఈ సంవత్సరం జనవరిలో 9,731 మంది తెల్ల రేషన్ కార్డులకు అర్హులుగా గుర్తించి మంజూరు చేశారు.

### చేర్పులు, మార్పులపై అయోమయం..

కొత్తగా రేషన్ కార్డులు జారీ అయిన నేపథ్యంలో జిల్లాలో దరఖాస్తుదారుల్లో తెల్ల రేషన్ కార్డు లేనివారిని 9,731 మంది కుటుంబాలను గుర్తించారు. జనవరిలోనే కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టినా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం మే నెల నుంచే బియ్యాన్ని పంపిణీ చేసే దిశగా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం జిల్లాలో బోయినపల్లిలో 553, చందుర్తిలో 655, ఇల్లంతకుంటలో 903, గంభీరావుపేటలో 717, కోనరావుపేటలో 836, ముస్తాబాద్‌లో 903, రుద్రంగిలో 914, సిరిసిల్లలో 1420, తంగళ్లపల్లిలో 710, వీర్నపల్లిలో 217, వేములవాడ అర్బన్‌లో 819, వేములవాడలో 421, వేములవాడ రూరల్‌లో 496, ఎల్లారెడ్డిపేటలో 767 కుటుంబాలకు రేషన్ కార్డులు అందించే దిశగా సర్వే చేసి మీ సేవ ద్వారా ఆహార భద్రత కార్డుల మంజూరు పత్రాలను అందుబాటులో ఉంచారు.

జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో కొత్త కార్డులు రాకపోగా కనీసం ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులను చేర్చకపోవడం, చేర్పులు, మార్పులు కూడా జరుగలేదు. జిల్లాలో చేర్పులు, మార్పులకు సంబంధించిన 20,606 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. రేషన్ కార్డుల్లో పిల్లల పేర్లు, కోడళ్ల పేర్లు చేర్చాలంటూ వేలాది మంది కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు చేర్పులు, మార్పులు పూర్తిస్థాయిలో జరగలేదనే విమర్శలు ఉన్నాయి. మీ సేవ కేంద్రాల్లో మార్పులు కనిపించకపోవడంతో మళ్లీ ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో చేర్పుల మార్పుల దరఖాస్తుల పెండింగ్‌లో బోయినపల్లిలో 1,321, చందుర్తిలో 1,760, కోనరావుపేటలో 1,403, ముస్తాబాద్ 1,914, రుద్రంగిలో 948, సిరిసిల్లలో 2,689, తంగళ్లపల్లిలో 1,333, వీర్నపల్లిలో 481, వేములవాడ రూరల్‌లో 1,105, వేములవాడలో 2,105, ఎల్లారెడ్డిపేటలో 2,032 దరఖాస్తులు ఉన్నాయి. 2018 సంవత్సరానికి ముందు దరఖాస్తులు చేసుకున్న వారిలో 2021 ఆగస్టులో 2,271 మందికి రేషన్ కార్డులు అందించారు. ఆ తరువాత మళ్లీ రేషన్ కార్డులు జారీ చేయడం చేర్పులు, మార్పులు పక్రియ ముందుకు రావడంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**జన గణనలో భాగంగా కుల గణన చేపట్టాలన్న కేంద్రం నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు**




**ఆత్మకూరు, మే 02**

ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. జన గణనలో భాగంగా కుల గణన చేపట్టాలన్న కేంద్రం నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు నిర్వహించారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జన గణనలో భాగంగా కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి.. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసర విజయచందర్ రెడ్డి మరియు పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ దేశంలో కుల గణన చేపట్టలేదు. బీసీల హక్కులను కాలరాయడం, బీసీల రిజర్వేషన్లను అణచివేయడమే కాంగ్రెస్ చరిత్ర. జన గణనలో కుల గణనను చేర్చడం ద్వారా ప్రధాని మోదీ ఈ దేశానికి అభినవ అంబేద్కర్‌గా నిలిచారన్నారు. శాస్త్రీయ పద్ధతిలో అన్ని కులాల వివరాలు సేకరించి, వారి సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించాలన్న ఉద్దేశంతో కులగణన చేపట్టనున్నారు నరేంద్ర మోదీ బిజెపి ప్రభుత్వం కులగణనకు ఎప్పుడూ సానుకూలంగానే ఉంది, శాస్త్రీయమైన కులగణన జరిగితే వెనకబడిన వర్గాలకు ఆర్థిక – సామాజిక లాభాలు అందుతాయని మా నమ్మకం అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వారి విజయమని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, 6 దశాబ్దాలుగా కులగణన ఎందుకు చేయలేదో చెప్పాలని వారు ప్రశ్నించారు. దేశ జనగణన లో భాగంగా కులగణనను చేపట్టి, దాని ఆధారంగా వెనకబడిన వర్గాలకి ఆర్థిక – సామజిక – సంక్షేమ లాభాలు చేకూర్చాలని ప్రధాని మోదీ గారు తీసుకున్న నిర్ణయాన్ని మేమంతా స్వాగతిస్తున్నామన్నారు. ఒడ్డెక్కేదాకా ఓడ మల్లన్న ఒడ్డెక్కినంక బోడ మల్లన్న అన్నట్టుంది కాంగ్రెస్ వైఖరి అని వారు దుయ్యాబట్టారు. ఇన్నేండ్లు అధికారంలో ఉండి కూడా, ఓబీసీ ల కులగణన చేయాలనే సోయి లేని కాంగ్రెస్ పార్టీ.. ఈరోజు బిజెపి చేయదలచిన కులగణనను తమ విజయం అని చెప్పుకోడానికి సిగ్గుపడాలని ఏద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, బయ్య పైడి, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, నాయకులు బొల్లెపల్లి రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, రవ్వ శివప్రసాద్, రాచర్ల నరేశ్, భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, మాచర్ల స్వామి, ఎస్సీ సర్దార్, బూర దశరథం, కోరుకోప్పుల ప్రశాంత్, కుక్కమూడి కిరణ్, శానబోయిన రాకేష్, పోగుల యాదగిరి, జక్కుల మహేందర్, ఆవుల సాంబయ్య, టెంకురాల రామారావు, తోట మల్లేశం, భయ్యా మాలగం, బండి శ్రావణ్ కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులగననకు,కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమే

**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ**

**శాయంపేట మే 2**

కుల గణనకు ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగానే వ్యవహరిస్తుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ చేపట్టబోయే జన గణ మనలో భాగంగా కులగలను కూడా నిర్వహించాలని ప్రధానమంత్రి అధ్యక్షతన సిసిపిఏ కీలక నిర్ణయం తీసుకున్న శుభ తరుణంలో ప్రజలకు మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు.ఇన్నేళ్లు ఈ దేశాన్ని పాలించినటువంటి కాంగ్రెస్ ఏనాడు తీసుకొనటువంటి నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ తీసుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని రాజ్యాంగం లోని ఆర్టికల్ 246 ప్రకారం గణన అనేది కేంద్ర జాబితాలోని 69 అంశంగా ఉందని అందువల్ల జనగణన కులగనన బాధ్యత పూర్తిగా కేంద్ర పరిధిలోనిదే రాజకీయ దురుద్దేశం తోటే కావాలనే కొన్ని రాష్ట్రాల్లో తమకు అధికారం లేకపోయినా సర్వేల పేరుతో కులాల లెక్కలు అశాస్త్రీయంగా సేకరించాయి ఆ సర్వేల వల్ల గందరగోళం ఏర్పడి సమాజంలో చీలికలు రాకూడదు అన్న ఉద్దేశంతోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నదని ఈ దేశాన్ని 70 ఏళ్లు పాలించినటువంటి కాంగ్రెస్ కులగనానికి ఎప్పుడు వ్యతిరేకమే అని స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నిర్వహించిన ఏ జనాభా గననలలో కూడా కులగణను కాంగ్రెస్ ప్రభుత్వాలు చేర్చలేదని 2010 అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కులగణన అంశాన్ని పరిశీలిస్తామని లోక్ సభకు హామీ ఇచ్చారు. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేస్తే అన్ని పార్టీలు అనుకూలంగా వారి అభిప్రాయాలు తెలిపిన కూడా కులగణన చేయలేదని ప్రతిపక్షాలు ఈ కులగనన అంశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని మన రాష్ట్రంలో సర్వేల పేరుతో కులగణన నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం సరైన లెక్కలను చూపెట్టక తప్పులతడకగా చూపెట్టడానికి ఇదొక నిదర్శనం అని ఇలాంటి సర్వేలతో కులగణన చేయడం వల్ల సమాజంలో సందేహాలు వస్తాయని ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని దేశంలోని సున్నితమైన సామాజిక నిర్మాణం రాజకీయల వల్ల చెడిపోకూడదని అంశంతో ఈ నిర్ణయం తీసుకోవడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఈ కుల గణనా వల్ల రేపు దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మర్రి జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు,బూర ఈశ్వరయ్య, భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్, మేకల సుమ, బూత్ అధ్యక్షులు, కదారి చంద్రమౌళి, కన్నెబోయిన రమేష్, ఎర్ర తిరుపతిరెడ్డి, చిందం గణేష్, బత్తుల శ్రీధర్, పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే కి ఆహ్వానం

**హసన్ పర్తి, మే-02**



వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజుని బైరాన్ పల్లి గ్రామంలో 6,7,8,9,తేదీల్లో జరగబోయే పెద్దమ్మ గుడి మరియు పెద్దమ్మ తల్లి విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యేని కలిసి ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బైరాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ కల్లెబోయిన కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగేనబోయిన రామకృష్ణ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాగారం ఉపాధ్యక్షులు తాళ్ల నరసయ్య, సొసైటీ డైరెక్టర్ మౌటం బిక్షపతి, మాజీ పెద్దమనుషులు ములకలపల్లి సారంగపాణి, కల్లబోయిన శ్రీకాంత్, సిద్ధ పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**హసన్ పర్తి, మే-02**



హసన్ పర్తి మండలం 66 డివిజన్ లో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 66 డివిజన్ అధ్యక్షులు కానిపర్తి కిరణ్, ఎర్రగట్టుగుట్ట చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి గౌడ్, మాజీ జెడ్పిటిసి వింజమూరు వెంకటేశ్వర్లు,మాజీ గ్రేన్ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బల్నుకురి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గురు కిరణ్, 66డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు కొండమీద సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దమ్మ నరసింహారాములు, మేకల ఆనందు, జన్ను రమేష్, 66డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల మధు, మండల సోషల్ మీడియాకోఆర్డినేటర్ బిగుల్ల సురేష్ తదితరులు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రజా ప్రభుత్వం పద్మశాలీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది : జిఎస్ఆర్

**శాయంపేటలో మే 2**



పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించాలని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పద్మశాలీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం టిఆర్పిఎస్ శాయంపేట మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ అధ్యక్షతన మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన తొలి, మలి దశ పోరాటాల్లో కీలక పాత్ర పోషించడంతో పాటు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో ఆయన విగ్రహ ఏర్పాటుకు తన వంతుగా సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లకంటి రాజ్ కుమార్, రాపోలు వీరమోహన్, కొండ పద్మ, ఈగ మల్లేశం, పద్మశాలి కార్యవర్గ సంఘం సభ్యులు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## జనగణనలో కులగణన ప్రధాని మోదీ నిర్ణయం చరిత్రాత్మకం

**జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి**

**హనుమకొండ పరకాల, మే 02,**

జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈ నిర్ణయం చరిత్రాత్మకం అని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలనీ కేంద్ర క్యాబినెట్ నిర్ణయించాడని స్వాగతిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి హనుమకొండ జిల్లా కార్యాలయం నుండి బైక్ ర్యాలీతో అదాలత్ వరకు చేరుకొని అదాలత్ అమరవీరుల స్థూపం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డా పెసరు విజయచందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, పులి సర్వోత్తం రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు ఆర్.పి. జయంత్ లాల్, మలోతు నాను నాయక్, తోపుచెర్ల అర్చన, రత్నా లక్ష్మి, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, సంద్ర మధు, తీగల భరత్ గౌడ్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.